# Official Spokesperson's response to media queries on Organisation of Islamic Cooperation statement on Delimitation Exercise in Jammu and Kashmir

May 16, 2022

# జమ్మూ, కాశ్మీర్‌లో డీలిమిటేషన్ ప్రక్రియ గురించి ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ చేసిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

మే 16, 2022

**జమ్మూ, కాశ్మీర్‌లో నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ గురించి ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసీ) చేసిన ప్రకటనపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి ఈ విధంగా పేర్కొన్నారు:**

"భారత అంతర్గత వ్యవహారాలపై ఐఓసీ సెక్రటేరియట్ మరోసారి అనవసరమైన వ్యాఖ్యలు చేయడం పట్ల మేము దిగ్భ్రాంతికి గురయ్యాము. గతంలో మాదిరిగానే, భారత్ యొక్క అంతర్గతమైన, విడదీయరాని భాగమైన జమ్మూ, కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంపై ఐఓసీ సెక్రటేరియట్ చేసిన వ్యాఖ్యలను భారత ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోంది. ఒక దేశం యొక్క ఆదేశానుసారం భారత్‌కు వ్యతిరేకంగా ఐఓసీ తన మతపరమైన ఎజెండాను అమలు చేయడం మానుకోవాలి."

**న్యూఢిల్లీ**
**మే 16, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.